1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత్ డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100, జి.ఎన్.రోడ్ మదరాసు,17

ఉదయం
విజయవాడ
శనివారం
10—8—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 129
పుటలు : 4
వెల : 25 పైసలు

కంచి దర్శనం వినారస్ వెంగుపూరు
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-1

అమెరికా నూతన అధ్యక్షుడుగా జెరాల్డ్ ఫోర్డ్: నిక్సన్ రాజీనామా



"కట్నాలు యిచ్చుకోలేక ఎలాగూ వయస్సు ముదిరిం తర్వాతే పెళ్లిళ్లు అవుతుంటే యిక వేరే ఆడపిల్లల వివాహ వయస్సు ప్రభుత్వం పెంచడం ఎందుకూ!"

వాషింగ్టన్, ఆగస్టు 9: అమెరికా అధ్యక్ష పదవికి శ్రీ రిచర్డ్ నిక్సన్ రాజీనామా చేశారు.

అమెరికా అధ్యక్ష పదవిని నిర్వహించిన వారిలో శ్రీ నిక్సన్ 37వ వారు. ఆయన తన రాజీనామా గురించి గతరాత్రి ప్రకటించారు.

ఈ రాజీనామా భారతీయ కాలమానం ప్రకారం నేటిరాత్రి 9.30 గంటలకు అమలులోకి వస్తుంది.

ప్రస్తుతం అమెరికా ఉపాధ్యక్షుడుగావున్న శ్రీ జెరాల్డ్ ఫోర్డ్ అదే సమయంలో అమెరికా 38 వ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

రిచర్డ్ నిక్సన్

శ్రీ నిక్సన్‌పై వాటర్‌గేట్ వ్యవహారానికి సంబంధించిన అభియోగాలు ఒకదానివెంట ఒకటిగా నిర్విసిద్ధాయి. దానితో ఆయన కాంగ్రెస్‌లో అభిశంసనకు రానున్న ప్రమాదం నివారించింది. ఈ తరుణంలో శ్రీ నిక్సన్ గత రాత్రి వైట్‌హౌస్ నుంచి దేశవ్యాప్తంగా ప్రసారమయిన టెలివిజన్ కార్యక్రమంలో తన రాజీనామా సంగతిని ప్రకటించారు.

జాతిప్రయోజనాలను కాదని, తన వ్యక్తిగత ప్రయోజనాలకు తాను ప్రాముఖ్యం యివ్వదలచుకోలేదని ఆయనఅన్నారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వైట్‌హౌస్‌లో కొత్త అధ్యక్షుడు వుండడం అవసరమని ఆయన చెప్పారు.

శ్రీ జెరాల్డ్‌ఫోర్డ్ దేశాధ్యక్షపదవిని స్వీకరించడంలో అమెరికా నాయకత్వం సమర్థుడయిన వ్యక్తిచేతుల్లో వుండగలదని ఆయన అన్నారు.

పదవిలో కొనసాగడానికి, వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించి తప్పించుకునేందుకు "పోరాటం" జరుపడానికి కాంగ్రెస్‌లో తనకు తగినంత గట్టి రాజకీయ ప్రాతిపదిక ఇంకా లేనందువల్ల అధ్యక్షపదవికి తాను రాజీనామా చేస్తున్నానని శ్రీ నిక్సన్ పేర్కొన్నారు.

"నేను జారుకునే వ్యక్తినికాదు. వ్యక్తిగతమయిన ఆవేదన వున్నాకూడా "పోరాటాన్ని" చివరి వరకు సాగించి వుండేవాడిని. మా కుటుంబంకూడా నన్ను ఆ పనే చేయమని ఏకగ్రీవంగా కోరివున్నది. అని ఆయన చెప్పడంచారు.

ప్రభుత్వ పాలనాబాధ్యతలను ఉపాధ్యక్షుడు పోర్డుకు అక్రమంగానూ అప్పగించదలచి నట్లు ఆయన తెలియ చేశారు.

నిర్ణయాలు తీసుకునే విషయంలో తాను ఏవయినా పొరబాట్లు చేసివుంటే దేశ ఉత్తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునేతాను ఆ విధంగా చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఒకవేళ తాను తీసుకున్న కొన్ని నిర్ణయాలో పొరపాటువున్నా అని దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నవేనని నిక్సన్ అన్నారు.

శాంతికోసం, దేశాభ్యున్నతికోసం తాను ఇక ముందుకూడా పోరాడుతానని ఎస్.సి.గాను, సెనెటర్‌గాను, ఉపాధ్యక్షునిగాను, అధ్యక్షునిగాను మొత్తం నుమారు తన పాతికేళ్ళ రాజకీయ జీవితంలో ఈ విధంగానే పోరాడానని ఆయన పేర్కొన్నారు.

పదవిలో కొనసాగడానికి పోరాటాన్ని జరుపడం ఇక అవసరమని భావించానన్నారు.

వాషింగ్టన్ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం తన రాజీనామా అమలులోకివస్తుందని, ఆ వెంటనే అధ్యక్షుడు శ్రీ జెరాల్డ్‌ఫోర్డ్ ప్రమాణం స్వీకరిస్తారని నిక్సన్ ప్రకటించారు.

నిక్సన్ తన ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు.

"వియత్నామ్ యుద్ధాన్ని అంతం చేయడంలో నేను ముఖ్యమైన పాత్ర వహించాను. వియత్నామ్‌లో శాంతి ప్రపంచ శాంతికి తోడ్పడింది. ప్రపంచశాంతి ఇంకా కృషి చేయవలసి వుంది. నేను విచారంలోనే అధ్యక్షపదవి నుంచి తప్పుకుంటున్నాను. నేను పదవిలో అయిదున్నర సంవత్సరాలు వున్నాను. ఈ కాలంలో అనేక విజయాలను సమసంపాదించాను అని చెప్పగలను.

అమెరికా ఉన్నతాదర్శాలను విడువరాదు. దేశం పురోభివృద్ధి సజీవిష్టం కావాలి. అమెరికా పుహత్తరదేశం. ఇక్కడివారు స్వేచ్ఛాపౌరులు. నేనుపదవి నుంచి వైదొలగినందువల్ల దేశ పురోగతి శీఘ్రతరం కాగలదని ఆశిస్తున్నాను.

ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు నాకు విచారాన్ని కలిగించాయి. నన్నుచివరవరకు బలపరచిన మిత్రులకు, మద్దతు దారులకు ఎంతో కృతజ్ఞుడను. నన్ను బలపరచినవారి పట్లకూడా నాకు వ్యతిరేక భావం లేదని చెప్పదలచాను. మనతిర్పు ఏదైనప్పటికీ దేశానికి మంచిజరగాలన్నదే మనందరికీ కోర్కె. కాబట్టి మనమందరం తిరిగి ఐక్యమై కొత్త అధ్యక్షునికి తోడ్పడదాము.

ప్రపంచ శాంతి సాధనలో అమెరికా, రష్యా మధ్య మరింత సహకారం అవసరమని భావిస్తున్నాను. దీన్ని దృష్టిలో పెట్టుకుని రష్యాతో మన సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలి.

అదే విధంగా అమెరికాకు, పశ్చిమాసియా దేశాలకు మధ్యగల మైత్రికూడా పెంపొందాలి. పశ్చిమాసియాలో శాంతిసాధనకు ఈ మైత్రి తోడ్పడుతుంది.

అణ్వస్త్రాల పరిమితి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ఆయుధాల ఉత్పత్తిని క్రమంగా తగ్గించి చివరకు వాటిని ధ్వంసం చేయడమే మనలక్ష్యం.

చైనా, అమెరికాల మధ్య సంబంధాలు కూడా మెరుగు పడుతున్నవి. అమెరికన్లు చైనీయులకు మిత్రులేగాని శత్రువులుకాదని అమెరికా బోధా యించింది. నేను జీవించి వున్నంతవరకు శాంతికోసమే కృషి చేస్తాను. శాంతికోసం నేను యిప్పటికే ఎంతో కృషి చేసి అనేక విజయాలను సాధించాను. యుద్ధజ్వాలలు లేకుండా శాంతియుతంగా జీవించడానికి అన్నిదేశాల ప్రజలకు పూర్వరంగం ఇప్పుడే మంచి అవకాశాలు వున్నవని నేను గట్టిగా చెప్పగలను."

ఈ ప్రకటన చేయడానికి గంటముందు నిక్సన్ వైట్‌హౌస్‌లో తనకు మద్దతుదారులు



(మిగతా 6 వ కాలంలో)

అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీ జెరాల్డ్ ఫోర్డ్

అమెరికా శాంతి విధానం కొనసాగింపు: కొత్త అధ్యక్షుడు ఫోర్డ్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 9: అమెరికా అధ్యక్షుడు కానున్న శ్రీ జెరాల్డ్‌ఫోర్డ్ నిన్న రాత్రి ఇక్కడ మాట్లాడుతూ నిక్సన్ ప్రభుత్వం చేపట్టిన శాంతి విధానాన్నే తాను కొనసాగించగలనని, డాక్టర్ హెన్రీ కిసింజర్ విదేశాంగమంత్రిగానే ఉంటారని చెప్పారు.

రాజీనామా చేశానని నిక్సన్ ప్రకటించిన తరువాత జెరాల్డ్‌ఫోర్డ్ టెలివిజన్‌లో ఒక ప్రకటన చేస్తూ కిసింజర్ గొప్ప వ్యక్తి అని శాంతి కృషిలో అనేక విజయాలు సాధించారని అన్నారు.

నిక్సన్ పదవి త్యాగం చేయడం వల్ల కూడా ఫోర్డ్ హర్షం తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు చేసిన త్యాగం మహత్తరమైనదని ఫోర్డ్ పునరుద్ఘాటించారు.

శ్రీ ఫోర్డ్ అమెరికాకు 38వ అధ్యక్షుడు అవుతున్నారు.

కిసింజర్ అనుసరించిన విదేశాంగ విధానం సముచితమైనదని, దాన్నే తాను బలపరచగలనని ఆయన తెలిపారు. ప్రస్తుత విధానం అమెరికా ప్రయోజనాలకు ఉపయుక్తమైనదని అన్నారు. శ్రీ ఫోర్డ్ మొదట నిక్సన్‌ను, ఆ తర్వాత కిసింజర్‌ను కలుసుకున్నారు.

అంతర్జాతీయ పరిస్థితి గురించి, అమెరికా విదేశాంగ విధానం గురించి ఫోర్డ్, కిసింజర్‌లు గంటన్నరసేపు చర్చించారు.

ఫోర్డ్ జీవిత విశేషాలు

వాషింగ్టన్, ఆగస్టు 9: "వాటర్ గేట్" వ్యవహారంతో అమెరికా రాజకీయ రంగం కలుషితమైవున్న తరుణంలో గెరాల్డ్‌రుడాల్ఫ్ పోర్డ్ జూనియర్ కొత్త అధ్యక్షుడుఅయ్యారు. ఈయన ఎంతో నిజాయితీపరుడని పేరు వున్నది. ఈయనపట్ల అమెరికన్లకు ఎంతో గౌరవభావం వున్నది.

అమెరికన్ ప్రతినిధుల సభకు స్పీకర్ కావాలన్నది ఈయన చిరకాలవాంఛ. కాని రిపబ్లికన్ పార్టీకి ఎప్పుడూ మెజారిటీ లేక పోవడంవల్ల స్పీకర్ కాలేకపోయారు. ఈయన రాజకీయాలలో పాతికేళ్ళక్రితం ప్రవేశించడమేగాక ప్రతినిధుల సభలో సభ్యుడుగా ఇప్పటివరకూ కొనసాగుతూనే వున్నారు. తొమ్మిదేళ్ళుగా రిపబ్లికన్ పార్టీ ప్రముఖులలోఒకడుగా పరిగణించబడుతున్నారు.

సైప్రస్‌లోఅగ్రశ్రేణి ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పుడు నిక్సన్, పోర్డ్‌ను కోరారు ఈ పదవినట్లు పోర్డ్‌కు ఇష్టంలేకపోయినా, సైకిక్ చైక్రిక పార్టీ ఆదేశానికి విధేయుడై ఉపాధ్యక్ష పదవి స్వీకరించారు. ఈ 40వ ఉపాధ్యక్షుని కాంగ్రెసు ఉభయ సభలు అత్యధిక మెజారిటీతో ఆమోదించారు.

పోర్డ్ వయస్సు 61 సంవత్సరాలు, 1976 లో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగినప్పుడు రిపబ్లికన్ పార్టీ ఈయనను అభ్యర్థిగా నిర్ణయించడం భారువున్న అభిప్రాయ ఇదివరకే ఏర్పడింది.

వాటర్‌గేట్ వ్యవహారంతో నిక్సన్‌కు ఏ రకమైన సంబంధంలేదని చివరవరకువున్నవారిలో గెరాల్డ్‌ఫోర్డ్ ఒకరు. కాని నిక్సన్ మూడు రోజుల క్రితం చేసిన ప్రకటనతర్వాత ఈయన వైఖరి మారింది.

పోర్డ్ రాజకీయ చేత్ర. అంతేకాని నాయకుడు కాదు"అని ఒక పరిశీలకుడు అన్నారు.

(4వ కాలం తరువాయి)

నిక్సన్ పదవీ విరమణపట్ల ఢిల్లీలో అధికారుల మౌనం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: అమెరికా అధ్యక్ష పదవి నుంచి శ్రీ రిచర్డ్ నిక్సన్ నిష్క్రమణ, శ్రీ జెరాల్డ్ ఫోర్డ్‌చే అధికార స్వీకరణ భారత్—అమెరికా సంబంధాలను, వాటిని మెరుగుపరచడానికి ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలను ఏ విధంగాను ప్రభావితం చేసే అవకాశంలేదు.

శ్రీ నిక్సన్ పదవీవిరమణ అమెరికాకు సంబంధించిన ఆంతరంగిక సమస్య అని భారత్ భావిస్తున్నందున ఆయన పదవి నుంచి విరమిస్తున్నట్లు వాషింగ్టన్‌లో వెలువడిన ప్రకటనపై న్యూఢిల్లీలో అధికారులెవరూ వ్యాఖ్యానం చెయ్యలేదు. అయితే అమెరికాకు ఇంత పెద్ద తెబ్బ తగలడం, దేశాధ్యక్షుడు రాజీనామా చేసిన పద్ధతి దానికి దారితీసిన పరిణామాల పట్ల ఇక్కడ, వివారం వ్యక్తమయింది.

అధికారులేగాని వ్యాఖ్యానించకపోయినప్పటికీ, మామూలుగా పంపే అభినందనల, సౌహార్ద్ర ప్రకటన సందేశాలు శ్రీ ఫోర్డ్‌కు వెడతాయి.

వాటర్‌గేట్ వ్యవహారం అమెరికా అంతరంగిక సమస్య అయినప్పటికీ, దాని విషయంలో భారత ప్రజలు హెచ్చుగా ఆసక్తి చూపుతూ వచ్చారు. ఈ వ్యవహారం అమెరికాను చాలా వేధిస్తున్నదని, ఏదో కొన్ని రంగాలను మినహాయిస్తే ఈ వ్యవహారం విధాన సంబంధంగా అమెరికా, దాని అధ్యక్షుడు తీసుకోగల చారవల్సినంటినీ స్తంభింపజేసిందని ప్రపంచంలో మిగతా చోట్ల వలెనే భారత్‌లో కూడా గుర్తించడం జరిగింది.

అందువల్ల యిప్పుడు వచ్చిన సుగింపు హర్షదాయకమయిన పరిణామంగా పరిగణించబడుతున్నది.

అమెరికా తన గాయాలను మాన్పుకోవడానికి ప్రయత్నిస్తుందని, ఈ కృషిలో శ్రీ ఫోర్డ్‌కు ప్రజల, కాంగ్రెస్ బలపర్చడం జరుగుతుందని, ఇక్కడ భావించబడుతున్నది. శ్రీ ఫోర్డ్ ప్రధానంగా దేశీయ సమస్యలపై దృష్టిని కేంద్రీకరిస్తారని, 1976 నవంబరులో జరగనున్న అధ్యక్ష పదవి ఎన్నికలో తనంతతానుగా పోటీ చేస్తారని భావించబడుతున్నది.

శాంతిసాధనకు నిక్సన్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను తాను కొనసాగిస్తానని డాక్టర్ కిసింజర్ విదేశాంగమంత్రిగా కొనసాగుతారని శ్రీ ఫోర్డ్ ఈవరకే ప్రకటించారు.

శ్రీ నిక్సన్ అధ్యక్ష పదవికాలంలో బాగా దిగనాసిల్లిపోయిన భారత అమెరికా సంబంధాలపై ఆయన నిష్క్రమణ ఏమి ప్రభావం చూపదని ఇక్కడ భావించబడుతున్నది. గడచిన కాలపు చికాకుల నుంచి బయటపడి, కొత్త, సుస్థిరతర సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని యిప్పుడు ఉభయ పక్షాలు వ్యక్తం చేస్తున్న ఆకాంక్ష ఉభయ పక్షాలు తమ తమ జాతీయ ప్రయోజనాలను అవగాహన చేసుకోవడం ప్రాతిపదికగా వ్యక్తివైపు నట్టిడిగాని వ్యక్తులపై ఆధారపడి వ్యక్తివైనది కాకపోవడమే ఇందుకు కారణం.

డాక్టర్ కిసింజర్ విదేశాంగ మంత్రి పదవిలో కొనసాగుతున్నందున ఈ కార్యక్రమానికి దోహదం జరుగుతుంది.

సోవియెట్ యూనియన్‌తోను, చైనాతోను అమెరికా సాగిస్తున్న సామరస్యపూర్వక సంబంధాలు కొనసాగుతాయని భావించబడుతున్నది.

ఈ పరిణామాలు, విధానాలు తనవల్లనే వచ్చినవని శ్రీ నిక్సన్ చెప్పుకోవడం సరైనదే అయినప్పటికీ, నిజానికి విధానాన్ని రచించినది డాక్టర్ కిసింజర్ అని, ఆయన శ్రీ నిక్సన్ చేత దానిని ఒప్పించగలిగారని, శ్రీ నిక్సన్ ఆయనను పూర్తిగా బలపరచారని ప్రపంచమంతా గుర్తించింది.

శ్రీ ఫోర్డ్ అదే విధంగా డాక్టర్ కిసింజర్‌ను బలపరచగలరా అన్నదే ప్రశ్న.

కాంగ్రెసులో డాక్టర్ కిసింజర్‌కు ఇరుపక్షాల మద్దతు పూర్తి భద్రపడినప్పటికీ డెమొక్రాటిక్ సెనెటర్ జాన్సన్ అధ్యక్ష పదవి వాంఛిస్తున్న వ్యక్తిలో ఆయన మాస్కో కుదురుకున్న ఒప్పందాలను దుయ్యబడుతున్నారు. అమెరికా స్నేహానికి కూడా డాక్టర్ కిసింజర్ మీద కినుకగానే ఉన్నది.

నిక్సన్ రాజీనామా: స్వరణ్‌సింగ్ వ్యాఖ్య

సియోల్, ఆగస్టు 9: అధ్యక్షుడునిక్సన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుగుణమైన చర్యఅని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

దక్షిణకొరియాలో అయిదు రోజుల పర్యటనకై శ్రీ సింగ్ ఇక్కడకు వచ్చారు.

అమెరికన్ ప్రజల, పార్లమెంటు సభ్యుల అభిప్రాయానికి తలఒగ్గి నిక్సన్ రాజీనామా చేశారని, ప్రజాస్వామ్య వాదులమైన తాము ఈ చర్యను హర్షిస్తామని ఆయన అన్నారు.

మునిసిపల్ నిబంధనలు ఉల్లంఘించి కట్టడాలు సాగిస్తే సహించేది లేదు: ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9: మునిసిపల్ చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించి అనుమతి లేకుండా నిర్మాణాలు చేయడాన్ని ప్రభుత్వం సహించదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు శాసనసభలో హెచ్చరించారు.

చట్టాలకు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి తోడ్పడవద్దని సభ్యులను ముఖ్యమంత్రి కోరారు.

పురపాలక సంఘం పిబ్బంది బషీర్‌బాగ్‌లో పెద్ద భవనాన్ని పడగొట్టడానికి సంబంధించి శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, సంపూర్ణ హాసన్, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్‌లు ప్రస్తావించిన అంశంపై సభానిబంధన 341 కింద పురపాలకశాఖమంత్రి శ్రీ చల్లాసుబ్బారాయుడు ప్రకటన చేస్తుండగా ముఖ్యమంత్రి జోక్యం కలుగ చేసుకున్నారు.

ఏమీ తప్పు చేయని ఆ పెద్ద భవనంలోని వారిని సానుభూతితో చూడాలని శ్రీ సి. వి. కె. రావు కోరారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్ట సెక్షన్ 428 కింద 1972 మే 11న ఆనంద్‌బిల్డింగ్ కార్పొరేషన్‌వారు ప్లానులు దాఖలు చేశారని శ్రీ సుబ్బారాయుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ పురపాలక సంఘం చట్టం, రే—అఫుల్ షరతులకు అనుగుణంగా లేనందున ఆ ప్లానులను పార్టీలకు తిప్పిపంపారు. రివైజ్డ్ ప్లానులను 1972 జులై 18న పార్టీ తిరిగి సమర్పించారు. అది కూడా చట్టాన్ని అనుసరించి, రే—అఫుల్ షరతులు అనుసరించి లేనందున వాటిని కూడా తిరిగి పంపారు.

ప్లాటులో కట్టిన భవనం 1972 జులై 18న దాఖలు చేసిన ప్లానునుసరించి గాని, లేదా హైదరాబాద్ పురపాలక సంఘంచట్టం, నిబంధనలు రైలాల అనుసరించి లేదని మంత్రి అన్నారు.

చౌక దుకాణాలకు బియ్యం సప్లయి పెంపుదల: ప్రభుత్వం సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9: తగినన్ని చౌక డిపోలు పెట్టడానికి ప్రస్తుతం చౌక డిపోలకు సరఫరా చేస్తున్న నెలసరి కోటాను 30 వేల టన్నుల బియ్యం నుండి 50 వేల టన్నులకు పెంచడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉందని రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ జఫగం వెంగళరావు నేడు ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేయనున్న పౌర సరఫరా సంస్థ వచ్చే పంటకాలం నుండి కార్యకలాపాలు ప్రారంభించగలదని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమయితే పరిశ్రమలవారీగా చౌక డిపోలను ఏర్పాటు చేయగలరని ఆయన హామీ యిచ్చారు.

ధరల పెరుగుదలపైన వర్షాలు లేకపోవడంవల్ల గ్రామాలలో రైతులకు ఇతర కార్మికులకు ఏర్పాటుచేయవలసిన సహాయ కార్యక్రమాలను గురించి నేడు శాసనసభలో సుమారు రెండున్నర గంటలపాటు చర్చ జరిగింది. చర్చలలో పాల్గొన్న వివిధ పక్షాల సభ్యులు అందరు ధరల పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇలా అన్నారు:—

ద్రవ్యోల్బణాన్ని అగ్గించడానికి, కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిని గురించి ప్రతిపక్షాలు ఎంత ఆందోళన చెందుతున్నాయో నాంగ్రెసుపార్టీ కూడా అంత ఆందోళన చెందుతోంది. ఈ విషయంలో ఇప్పుడు తీసుకున్న చర్యలు చాలవు. తీవ్రమైన చర్యలను కేంద్రం తీసుకోగలదనే విశ్వాసం.

మనరాష్ట్రంలో రెండు మాసాలనుండి సకాల వర్షాలు లేక దెబ్బతిన్నాం. ఈ విషయాన్ని కేంద్రానికి చెప్పాం. శ్రీ సుబ్రహ్మణ్యం యిటీవల ఇక్కడకు వచ్చినపుడు కూడా చెప్పాము. ఈ మధ్య వర్షాలు పడటం వల్ల కొన్ని ప్రాంతాలలో పరిస్థితి మెరుగుపడినది. అయితే, మనం అశ్రద్ధ చేసే వీలులేదు. ఈ విషయాన్ని ప్రభుత్వము చేతకానా తీసుకోవడంలేదు. జిల్లాలో పరిస్థితిని గూర్చి ఎప్పటికప్పుడు కలెక్టరులతో సంప్రదిస్తున్నారు. ద్రవ్య వినియోగం బిల్లును సభవారు ఆమోదించారు గనుక రోడ్లు భవనాలు శాఖ ఇరిగేషన్ శాఖ పనులు వెంటనే ప్రారంభిస్తే చాలామందికి పనులు కల్పించవచ్చు. వీలయినంత వరకు ప్రజలకు ప్రభుత్వము సహాయం చేస్తుంది. తిండి లేక ఎవరూ చనిపోయే పరిస్థితి ఎప్పుడూ రాదు.

కిలో బియ్యం రూపాయి సబ్సిడీ సైలకు అమ్మించడాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఇలా చెప్పారు:—

బియ్యం కిలో రు. 1—40కు విక్రయింపచేయిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటాము.

చౌక దుకాణాలకు సరఫరా చేయడానికి తగినన్ని నిలువలు ఉన్నాయి. వీటికి నెలకు ఇప్పుడిస్తున్న బియ్యాన్ని 30 వేల టన్నుల నుండి 50 వేల టన్నుల ఎరకు పెంచడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పుడు వర్షం పడింది గనుక పంట పండుతుందని రైతులకు ధైర్యం వస్తుంది. అందుచేత రైతునుండి ధాన్యం బయటకు వస్తుంది.

లెవిలింగ్ అవసరం లేదంటూ ఆ పరిస్థితులు మనకు రాలేదని దేశంలోని అన్ని రాష్ట్రాలలోకన్నా మనం మంచి స్థితిలో ఉన్నామని అన్నారు.

ధాన్యసేకరణ మొదలయినవాటిలో రైతులకు యిబ్బంది కలిగించకుండా మనం స్వంత పౌర సరఫరా సంస్థను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.

రైతులనుండి రిక్విజిషన్ చేస్తున్నందువల్ల కల్గుతున్న ప్రయోజనాన్ని వివరిస్తూ ఇందువల్ల గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో ధాన్యం ధర పది రూపాయలు పడి పోయిందని చెప్పారు.

ముతకధాన్యాలు స్వేచ్ఛగా రవాణా చేయడానికి అనుమతించే కేంద్ర విధాన ప్రభావం వల్ల, మన రాష్ట్రంలో ఈ ధాన్యాల ధరలు కొంత హెచ్చు అయాయన్నారు.

హిందువులు కానివారికి హిందూమత సంస్థల్లో ఉద్యోగాలు కోరే హక్కు లేదు —సభాపతి తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9: హిందూమత సంస్థలలో హిందూమతానికి చెందిన అన్ని తరగతులవారికి, వర్గాల వారికి ప్రవేశం ఉన్నది దాని హిందూయేతరులను మాత్రం ప్రవేశం లేదని రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి ఇవాళ శాసనసభలో తీర్పు చెప్పారు.

దేవాలయ నిర్వహణను సంబంధించిన పరిపాలనా వ్యవస్థలో, అన్ని ఉద్యోగాలు హిందువులు కానివారిని కూడా నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేయడం చట్టవిరుద్ధమవుతుందని శ్రీ రంగారెడ్డి తన తీర్పులో పేర్కొన్నారు.

రెండు సమస్యలపై, ముఖ్యంగా తిరుమలపై శ్రీ వేంకటేశ్వర ఆలయానికి సంబంధించి, శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్) ఈ మధ్య ప్రశ్న రూపంలో ప్రస్తావించిన వాటిపై సభాపతి ఈ తీర్పు యిచ్చారు.

రాజ్యాంగ చట్టంలోని అంతాలను సుప్రీం కోర్టు తీర్పులను దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించినమీదట, మన రాజ్యాంగం లౌకిక స్వభావం గలదిగనుక ఏ మత వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం పెట్టుకోడానికి వీలులేదనే నిర్ణయానికి తాను వచ్చినట్లు సభాపతి వివరించారు.

ఈ విషయమై అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాన్ని కూడా తెలుసుకున్న సభాపతి శ్రీ రంగారెడ్డి తీర్పులో ఇలా చెప్పారు: "హిందూమతంలో విశ్వాసంలేని వారిని, స్వేచ్ఛగా ఆలయాలలో ప్రవేశించనివ్వాలని హిందూమత సంస్థలను బలవంతపెట్టడం ఆయా సంస్థలకు రాజ్యాంగం ప్రకారం ప్రసాదించిన స్వాధిమిక్యవ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడమే అవుతుందని, న్యాయస్థానాలు అభిప్రాయపడుతున్నారు. హిందూ దేవాలయ పరిపాలనా వ్యవస్థలో హిందువులు కానివారి నియామకాలు గురించి అడ్వొకేట్ జనరల్ ఇలా అన్నారు: "ఎలుగుల తిరుపతి దేవస్థానం పరిపాలనా వ్యవస్థలో అనేక ఉద్యోగాలు రాజ్యాంగంలోని 14, 15, 16 ఆర్టికల్స్ క్రిందికి వస్తే ప్రభుత్వ పరిధిలోని ఉద్యోగాలు కావు. ఉద్యోగానికి, లేదా రాష్ట్రంలో ఏ పదవికైనా నియమించబడడానికి సమాన అవకాశం కల్పించే ప్రాథమికస్వభావాన్ని మినహాయింపు చూపించే 16వ ఆర్టికల్‌లోని 5వ క్లాజు అసందిగ్ధమైనదే ఉన్నది. ఏ మత సంస్థలకు చెందిన ఉద్యోగానికైనా నియమించబడే వ్యక్తి, లేదా ఆ మత సంస్థల పాలకవర్గంలో సభ్యుడుగా నియుక్తులయ్యే వ్యక్తి, ఆ మతంలో విశ్వాసం కలిగిన వాడై ఉండాలని ఈ క్లాజు ఆదేశిస్తుందువల్ల, ఇది 16వ ఆర్టికల్‌లోని నిషేధం క్రిందకు రాదు. రాజ్యాంగ నిబంధన స్పష్టముగా ఉన్నందున, దేవాలయ పరిపాలనా వ్యవస్థలలో ఉద్యోగాలకు హిందూయేతరులను నియమించాలని ప్రభుత్వం ఆదేశించడం చట్టవిహితంకాదు. అని సభాపతి పేర్కొన్నారు.

అంతకుముందు జరిగిన చర్చలో సభ్యులు పరస్పర విరుద్ధ అభిప్రాయాలు వెల్లడించినప్పుడు, శ్రీ సుల్తాన్‌సలాఉద్దీన్ ఓవైసీ (పబ్లిక్) కుదిపూడి భాస్కరరావు ఈ విషయమై సభలో చర్చ జరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వివిధ మతాలవారు, తమ తమ దేవుళ్లను ఆరాధిస్తూ, వారి వారి ఆచారాలను పాటిస్తున్నప్పుడు, ఇప్పటి పరిస్థితిని కొనసాగనివ్వవచ్చు. ఒక మతంవారికి అవకాశం యివ్వాలని ఇతర మత సంస్థలను బలవంతం పెట్టడం మంచిదికాదు అన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (కాం.) శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కాం.) శ్రీ వి. శ్రీకృష్ణ (కా.) శ్రీ ఎం. హోంబార్ (మా.) తదితరులు, హిందూ దేవాలయాలలోనికి అన్ని మతాలవారిని రానివ్వాలని అలాగే హిందువులు, అన్ని మతాలవారి దేవాలయాలలోకి వెళ్లే అవకాశం ఉండాలని కోరారు.

ఢిల్లీలో కాంగ్రెసు ప్రదర్శన: లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, ఆగస్టు 9: లోక్‌సభలో నేడు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సభాధ్యక్షులవారికు అంతరాయం కలిగింది.

కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

ఢిల్లీలో నేడు జరిగిన యువజనకాంగ్రెసు ప్రదర్శన సందర్భంగా ప్రభుత్వయంత్రాంగం వినియోగించబడిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ విషయమై జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజిపాయ్ మొదటి తీర్మానాన్ని ప్రతిపాదించడంతో, సభాపతి దాన్ని తీసుకోలేదు.

ప్రతిపక్షాల ఆరోపణను మంత్రులు శ్రీ ఇ. కె. గుజ్రాల్ శ్రీ సుబ్రహ్మణ్యంలు తిరస్కరించారు.

నేడే చూడండి
విజయవాడ — జైహింద్ టాకీస్‌లో
నాటకాలరాయుడు
నాగభూషణం, కాంచన, పద్మనాభం, సత్యనారాయణ మొదలగువారు
త్వరలో అన్ని ముఖ్య కేంద్రములలో
—తాళరామ రిలీజ

ప్రజాతంత్రం
సామాజిక వార పత్రిక
కొందరి జీ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. శ్రావణ బ. పంచమి

1974 వ సం. ఆగస్టు 10 శనివారం
శని: బ. పంచమి: రా. 8.32, అశ్విని: రా. 11.33, వర్జ్యం: ప. 7.22 మొదలు 9.03 వరకు. దు. 9.22 మొదలు 11.00 వరకు..

1974 వ సం. ఆగస్టు 11 ఆదివారం
ఆది: బ. షష్ఠి: రా. 7.59, భరణి: రా. 12.06, వర్జ్యం: రా.12.01 మొదలు 1.36 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. శ్రావణ బ. పంచమి : శనివారం

"హైదరాబాదు యూనివర్శిటీ"

—:o:—

హైదరాబాదులో కేంద్ర విశ్వ విద్యాలయం స్థాపనకి సంబంధించిన బిల్లు లోక్‌సభ ఆమోదాన్ని పొందింది నూతన విశ్వవిద్యాలయం ఈ విద్యా సంవత్సరంలో కొన్ని కోర్సులకి పరీక్షలు నిర్వహించే అవకాశం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ అన్నారు వీలయినంత త్వరలో కొన్ని "కోర్సు"లు ప్రారంభించటానికి ప్రయత్నాలు జరుగగలనని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. సుబ్బిరామిరెడ్డి తమ ప్రసంగంలో ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులలో జంటనగరాలలోని విద్యా సంస్థలలో ప్రవేశం గురించి అసంతృప్తి ఉన్న సంగతి కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన సంఘమే పేర్కొన్న విషయాన్ని సభకి గుర్తుచేశారు.

త్వరలో మొదలు కానున్న కేంద్ర విశ్వవిద్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన వారికి 80 శాతం సీట్లు కేటాయింపబడవని కేంద్ర విద్యా శాఖమంత్రిచేసిన ప్రకటన సూచించినట్లు తోస్తుంది. శ్రీ మల్లి కార్జున్ కేటాయింపు లేకపోవటం వల్ల తమ అసంతృప్తిని వెలిబుచ్చినట్లు ఊహించవచ్చు ఆయన తన ప్రసంగంలో రిజర్వుడు సీట్లని గురించి ఒక సూచన చేశారు. వీటిలో సగం తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించాలని ఆయన అన్నారు. స్థానికులు అన్నమాటకి అర్థం చెప్పటం ఎంత కష్టమో ఇటీవల జరిగినదంతా తెలుపుతూనే ఉంది. ఒకరకం స్థానికుల రాష్ట్రం అంతటికీ చెందిన వారయితే, ఆరు సూత్రాల పథకం ఫలితంగా మరొకరకం స్థానికులు జిల్లాలకి చెందిన వారవుతారు. తెలంగాణా ప్రాంతం వారికి కేటాయింపులు ఉండాలన్న కోరికతో ఆరు సూత్రాల పథకంలో గుర్తింపు పోగొట్టుకున్న ప్రాంతీయులు తిరిగి సృష్టింపబడుతారు. ఇటువంటి పరిణామం మొదలయిన తరువాత ఎటువంటి వేచీలు మళ్లీ మొదలవుతాయో చెప్పటం కష్టం. ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతం వారికి ఆ రాష్ట్రం రాజధానిలో ప్రత్యేకమయిన సదుపాయాలు అవసరం కావటమే ఆశ్చర్యం కలిగించేట్లుగా ఉంటుంది శ్రీ హసన్ స్థానికులకి 80 శాతం సీట్లు కేటాయించటం జరుగదని అన్నారు. కొన్ని రోజుల కింద ఆయన సహచరుడు ఒకరు స్థానికులకి ఉద్యోగాలని పరిమితం చెయ్యటాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడులలో ఒకరకం స్థానికులకి తప్ప ఉద్యోగాలు ఇవ్వరాదన్న ప్రచారం జరిగినప్పుడు దానిని ఎందరో ఖండిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ విషయంలో మాత్రం విచిత్రమయిన వైఖరులు ఎన్నో బయటపడుతూ ఉంటాయి ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలో ఆరు సూత్రాల పథకం ప్రకారం నెలకొల్పబడే విశ్వ విద్యాలయంలో ఆ రాష్ట్రానికి స్థానికులయిన వారికి కేటాయింపు ఉండదు; ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో మాత్రం స్థానికుల సిద్ధాంతానికి గుర్తింపు ఉంటుంది.

నిక్సన్ నిష్క్రమణపై వివిధ దేశాల విభిన్న వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : శ్రీ నిక్సన్ రాజీనామా ప్రకటన వెలువడిన ఏడు నిముషాలకు సానియెట్ వార్తాసంస్థ రెండు పేరాగ్రాఫులో ఆవార్తను తెలియజేసింది. కాని చైనాకు చెందిన న్యూచైనా వార్తాసంస్థ నిక్సన్‌ను గురించి ఏమీ ప్రస్తావించలేదు.

నిక్సన్ అనుసరించిన విదేశాంగ విధానం పట్ల మాస్కో సానియాతో "కొంత సాఫల్యతకాశాలను స్పృశించాం"దని, ఆయన నిష్క్రమణ ఈ అవకాశాన్ని మరొకమారు సంశయాస్పదం చేస్తున్నదని టిరూల్ దినపత్రిక అన్‌సహార్ పేర్కొన్నది.

పోర్ట్ ప్రభుత్వం ఇజ్రేల్‌ను బలపర్చగలదని తాము గట్టిగా విశ్వసిస్తున్నామని ఎంబేర్ రక్షణమంత్రి చెప్పారు.

నిక్సన్ రాజీనామావల్ల ప్రపంచ ద్రవ్య విపణులలో అమెరికన్ డాలర్ విలువ బాగా పెరిగింది. "అధ్యక్షులు లిండిపోతే డాలర్ పైకి పోయేట్లు కనిపిస్తున్న"దని బ్రసెల్స్ బ్యాంకు అధికారి ఒకరు పేర్కొన్నారు.

టెలివిజన్‌లో నిక్సన్ ప్రసంగాన్ని ఉపగ్రహ ప్రసారం ద్వారా ప్రపంచంలో కోట్లాది ప్రజలు వీక్షించారు.

లండన్‌లో ప్రధాని హెరాల్డ్ విల్సన్ ప్రతినిధి పత్రికల వారితో మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షులయినవారందరితోనూ ఆయన బాగానే పనిచేశారని, యిది కొనసాగుతుందనే విశ్వసిస్తున్నారని అన్నారు.

కెనడా ప్రధాని ట్రూడియూ వెంటనే ఎలాంటి వ్యాఖ్య చెయ్యలేదు. అయితే నిక్సన్‌ను అనుసరించిన అంతర్జాతీయ విధానాలమీద్తం మీద ప్రసంశనాని మంచివని ఆయన ఆ వార్త రాకముందు అన్నారు.

ఉగాండా అధ్యక్షుడు అమిన్, శాంతిని సాధించినందుకు శ్రీ నిక్సన్‌ను ప్రసంశించ అంతా గుర్తుంచుకుంటుందని చెప్పారు.

శ్రీ నిక్సన్ వ్యక్తిగత దురదృష్ట పట్ల సమిష్టి విపణి దేశాలకు, నాటో దేశాలకు చెందిన దవుర్య ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. శ్రీ నిక్సన్‌గురించి మర్చిపోలు మామూలు దశకు రావడం అత్యవసరమని ఒక ప్రముఖ అధికారి అన్నారు.

—:o:—

శ్రీ గిరికి వీడ్కోలు ఏర్పాట్లు : కేంద్ర మంత్రివర్గం వర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : రాష్ట్రపతి పదవి నుంచి విరమిస్తున్న శ్రీ వి.వి. గిరికి వీడ్కోలు చెప్పడానికి ఏర్పాట్లు గురించి కేంద్ర మంత్రి వర్గం నేడిక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమై చర్చించినట్లు తెలుస్తున్నది.

మంత్రి మండలిలోని సభ్యుల పేర్లు చెప్పిన వెండి రేదా బంగారు పళ్లాన్ని శ్రీ గిరికి వారు ఇచ్చే విందులో బహూకరిస్తారు.

హైదరాబాద్ గుర్రపు రేసులు

(అశ్వమోద్)

హైదరాబాదు, ఆగస్టు 9 : భక్కడిగుర్రపు రేసులు రేపు ప్రారంభం కానున్నాయి. తొలి రోజు ఆరుసందాలు జరుగుతాయి.

ఈ రేసులకు మద్రాసు రేసుకోర్సులోవలెనే అక్కడ రేసులు జరిగినప్పటివలెనే బెట్టింగ్ సౌకర్యాలు కలుగ చేస్తున్నారు.

కనీస వందెం పదిరూపాయలు, జాక్‌పాట్ ట్రిబుల్, తణజా, పూలులు, రన్నింగ్ కామెంటర్ ఉంటాయి.

ప్రవేశ రుసుం మొదటి ఎన్‌క్లోజరుకు రు. 2లు, మెంబర్సు ఎన్‌క్లోజరుకు రూ 7లు.

రేపటి రేసులకు ఎంపికలు : మొదటిరేసు: 1. నోబుల్ వెంచర్ 2. అగిస్‌కోర్టు.

రెండవరేసు : 1. అనాబ్—యే—హె, 2. ది పాత్రషియాన్, 3. కింగ్స్ ప్రాలిక్,

మూడవరేసు : 1. మాగ్నానిమస్, 2. వంశీ 3. పాపీచెల్లర్.

నాలుగవ రేసు : 1. ట్రూఫ్రెండ్, 2. బాయిస్‌చాయిస్ 3. వాల్డిమర్.

అయిదవరేసు : (1) పినిక్కియో (2) వాల్‌స్ట్రీట్, (3) జాక్‌కివిల్ అప్‌సెట్‌ఓమన్ నైట్.

ఆరవరేసు : 1. కంగ్రాచ్యులేషన్స్ 2. యేలక్కా.

జాక్‌పాట్ : 2, 3, 4, 5, 6 రేసుం

ట్రిబుల్ : 4, 5, 6 రేసులు.

మొదటి తలానా : మూడవరేసు.

రెండవతలానా : అయిదవరేసు.

రాజబహదూర్‌తో పైలట్‌ల ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: సమ్మె చేస్తున్న ఇండియా పైలట్‌ల తరపున ముగ్గురు ప్రతినిధులు పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్‌ను కలుసుకుని, స్లిప్ పద్ధతి ప్రవేశ పెట్టటానికి వ్యతిరేకిస్తున్న తమ వాదాన్ని గట్టిగా పార్కి చెప్పారు. సుమారు రెండు గంటలు సాగిన యీ సమావేశం పైలట్ ప్రతినిధులు అభ్యర్థన పై ఏర్పాటు అయినట్లు తెలుస్తోంది.

ఈ స్లిప్ పద్ధతిని అమలు చేసి ఎట్లా పని చేస్తుందో ఒక సారి పరీక్ష చేసి చూడాలని తాము లోగడ చేసిన విజ్ఞప్తిని శ్రీ రాజబహదూర్ తిరిగి చేశారని తెలుస్తోంది. పనిలోకి తిరిగి రావలసిందిగా ఆయన కోరారు.

దీనికి పైలట్‌ల ప్రతినిధులు ఏ విధమైన దోరణి కనపరచారో వెంటనే తెలియరాలేదు కాని, మంత్రి విజ్ఞప్తిని, తదితరమైన అంశాలను బొంబాయిలో జరిగే సాధారణమండలి సమావేశానికి నివేదించాలని వారు అనుకొంటున్నట్లు తెలుస్తోంది.

మునేరు ఆక్వాడెక్టు కంట్రాక్టులో మాజీ మంత్రిపై ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9: నాగార్జునసాగర్ ఎడమకాలువ మీద మునేరులిఫ్టెడెక్టు నిర్మాణ సందర్భంలో ప్రభుత్వం నుంచి కంట్రాక్టు పొందిన కంట్రాక్టర్లు అప్పటి నీటిపారుదల శాఖా మంత్రికి అయిదులక్షల రూపాయలు పారితోషికంగా యిచ్చినట్లు శ్రీ వంగా సత్యనారాయణ దేశు శాసన సభలో ఆరోపించారు.

ఈ ఆక్వెడెక్టు విషయమై ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎన్. డి. ఎన్. పేసిన ప్రశ్న సందర్భంగా శ్రీ వంగా యీ ఆరోపణ చేశారు.

రు. 99 లక్షలు ఖర్చుఅవుతుందనిఅంచనా వేయబడిన యీ ఆక్వెడెక్టు మొదటి దశ పనులు ఏప్ రియంబేసు 1968 లో కేంద్ర జలవిద్యుత్ సంఘం సంప్రతింపులతో మొదలయ్యాయి. 76 లక్షలకు తి గని అంచనాలు పంపబడ్డాయని ప్రధానప్రశ్నకు జవాబుగా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి తెలిపారు.

1939 జనవరిలో కంట్రాక్టు పెట్టాలనే ఆలోచనతో డిజైన్ పూర్తి కానందుకు వెండి పనులు పెట్టడంలో కుమ్మక్కు అయ్యినట్లు ప్రభుత్వానికి తెలియదని శ్రీ కృష్ణ మూర్తి తెలియచేయుచూ శ్రీ వంగాకు సమాధానమిస్తూ శ్రీ వంగా పేరుతో పిట్ట ప్రత్యేకం వ్యవహారంలో కాంట్రాక్టరులు బంధువులనీ, వారంతా కుమ్మక్కుఅయినారని, ప్రభుత్వాధికారి నివేదికల నేపథ్యంలో ఇందులో కూడా అలా జరిగినట్లు ప్రభుత్వానికి తెలియదనడం సబబుకాదని శ్రీ కృష్ణమూర్తి అన్నారు. ఇందు గురించి కూడా దర్యాప్తు జరిపించమని ఆయన అడుగగా ఆ కోర్కెను ముఖ్యమంత్రి తోసివేశారు.

అధ్యాపక సిబ్బంది అయినందు ఆవకాశం లేదు గనుక కంట్రాక్టులు ఇవ్వడానికు అడుగుతుంటే పూర్వ ప్రభుత్వం ఏమి చేసిందో, గతబంధుత్వాలు ముఖ్యమంత్రి అన్నారు.

గత ఎన్నికల సమయం కోటి రూపాయలకు పైగా కంట్రాక్టర్లనుండి అధికారులలోవున్న వారికి పార్టీ నిధి కింద యివ్వబడిన అధికారంలో వున్నవారు యీ చేలలో యిచ్చి ఆ చేలలో తీసుకున్నారని శ్రీకృష్ణ అంటీంచారు. అది తమకు తెలియదని మంత్రి అన్నారు.

బంగాళాఖాతంలో వాయుగుండం : ఆంధ్రలో భారీ వర్షసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : బంగాళాఖాతం వాయవ్య ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంవల్ల వచ్చే 48 గంటలలో ఒరిస్సా, ఉత్తర ఆంధ్రప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు పడవచ్చునని ఇక్కడ వాతావరణ పరిశోధనా కార్యాలయం విస్తృతంగా తెలియచేసింది.

వాయుగుండం నిన్న ఉదయం పారాదీప్‌కు 200 కిలోమీటర్లు తూర్పుగా ఏర్పడింది. అది నేటి మధ్యాహ్నానికి ఉధృతం కావచ్చు.

అయితే ఆస్సాంలోనూ, దాని పరిసర రాష్ట్రాలలోనూ వర్షాలు తగ్గుతాయని కూడా వాతావరణ పరిశోధన కార్యాలయం తెల్పింది.

తిరుపతిదేవస్థానానికి స్వతంత్ర ప్రతిపత్తి తగదు : శాసనసభలో సభ్యుల హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9 : తిరుపతి దేవస్థానం స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా చేయాలన్న ప్రతిపాదనను నేడు రాష్ట్ర శాసనసభలో పలువురు సభ్యులు వ్యతిరేకించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్ శ్రీనివాసులరెడ్డి (ఎస్. డి. ఎస్.) దీనిని గురించి ప్రస్తావించినప్పుడు సభ్యుల పై అభిప్రాయం వెల్లడించారు. ప్రభుత్వ అజ్మాయిషీలో ఉన్నప్పుడే అక్కడి వ్యవహారాలు సరిగా లేవనీ, స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తే పరిస్థితి మరింత అధ్వాన్నమవుతుందని సభ్యులు అన్నారు.

దేవాదాయ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సమాధానమిస్తూ, గత జూన్ మాసంలో తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి, ఈ దేవస్థానానికి స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా ఏర్పాటుచేయాలని కోరిందని, ఆ తీర్మానం దేవాదాయశాఖ కమిషనర్ పరిశీలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్థాయిలో ఇంకా ఎటువంటి నిర్ణయము గైకొనలేదని ఆయన తెలియజేశారు.

లోగడ దేవస్థానం అధ్యక్షునికి, ప్రధాన కార్యనిర్వాహణాధికారికి పాలకమండలికి తగాదాలు పడటం, పత్రికలలో పోవడం వంటి సంఘటనలు జరిగాయి అని శ్రీ శ్రీనివాసులరెడ్డి, శ్రీ వి. శ్రీకృష్ణ (కా) శ్రీ వంగా సత్యనారాయణ (క.) ప్రభృతులు అన్నారు.

స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా చేయడానికి వారు గట్టి వ్యతిరేకతను తెలిపారు.

ఎర్రకోట వద్ద ఉగ్రవాదుల దాడి

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : ఎర్రకోట వద్ద ఉగ్రవాదులు దాడి చేసి ఒక పోలీసు అధికారిని చంపివేసారు. ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ సంఘటన నిన్న సాయంత్రం జరిగింది. ఎర్రకోట వద్ద ఉన్న ఒక పోలీసు పికెట్ వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన తరువాత ఎర్రకోట వద్ద పోలీసు పికెట్ వద్ద కాపలా పెంచారు.

తిమిరంతో సమరం

కవిత సంపుటి. శ్రీ దాశరథి రచన. డెమ్మీ 16X100 పుటలు. వెల: 5 రూ. ప్రతులకు : ఆంధ్రసారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్డు, హైదరాబాదు—1 లేక ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్డు సికిందరాబాదు—3. లేక విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ.2

అన్నిరకాల కవితల్లో అతిలేరి, నవ్యకవిత్వంపై, మోజుబూపీ, తమ రచనల ద్వారా అటు పెద్దలనూ, ఇటు పిన్నలనూ తలలూపజేసే దక్షతగల కవివతంసులు దాశరథిగారు. రచనలో కొత్తపాతల మేళవింపు కేలుగీతిని మెరుస్తూ ఉంటుంది. ఈ పున కనుస్సూ ఆ గీతిలోనే అవతరించింది.

నాలుగు పున్నాలు చూచి, నలుగురి రచనలు ఆదర్శంగా పెట్టుకొని, ఏదేదో వూహించి రాసేది కవిత్వంగా చెలామణి అవుతున్నా, అది కవిత్వంకాదు. తాను అనుభవించిన కష్టసుఖాలను బాగా జీర్ణం చేసుకున్నప్పుడే కవి హృదయం నుండి చక్కని కవిత్వ ఉరవడి వేస్తూ బయట పడుతుంది. కవితోని ఉదారభావాలు దీనికి దోహదమిస్తాయి.

శ్రీ దాశరథి తెలంగాణా విమోచన నోద్యమంలో ప్రముఖపాత్ర వహించి, ఎన్నో కష్టనష్టాలనుభవించిన అనుభవజ్ఞులు. భావోద్రేకంతో అప్పుడప్పుడు వారి, ప్రకటించిన కవితలే ఈ "తిమిరంతో సమరం"గా కూర్చబడ్డాయి.

"వెనక్కి పోతూ
ముందుకు పోతున్నా మనుకునే
నెత్రివెంగళాయిల "విజ్ఞాసజ్ఞాతులు"
అజ్ఞానపు గీతులు
అనూయాకుణ్ణి ఆదరించేవాడు లేడు.
భక్షకుణ్ణి భక్షించేవాడు లేడు
సమష్టివాదం నమసిపోయింది
వ్యష్టివాదం తిష్టవేసింది"

అని యిప్పటి దేశం దయనీయస్థితి చక్కగా చిత్రిత మయింది.

మనం తిమిరంతో ఉన్నాం. వెలుగెక్కడా కానరాలేదు. ఆశాజ్యోతి ఆరిపోయినట్టుంది. ఇట్టి స్థితిలో కవికుమారులు కలాలను చొక్కాపేలకు తగిలించి, మొలనుంచి కత్తిని బయటికి తీసి, మితిమీరిపోతున్న దురన్యాయాలను బేధించవలసిన సమయం ఇది. కవికుమారులు కలం కత్తిగా మారాలన్నమాట! తమ ప్రబోధాలతో ప్రజలకు ఉద్దేశం కలిగించి, అక్రమ అన్యాయ రాక్షసులను సంహరించడానికి సిద్ధపడజేయాలి.

శ్రీ దాశరథి తిమిరంతో సమరం చేస్తున్నారు. అందరూ ఆయనను అనుసరించాలి. ఇది ఆయన సంకల్పం అనుకోవచ్చు.

తలుపుమూసి వుంటే వీకరే! కాంతి కనాటం తెరిస్తే తిమిరం మటుమాయమవుతుంది. సమర్థులయిన విద్యుత్కవులు విద్యాస్వేచ్ఛం గారు ఈ 'కాంతికవితాన్ని' తెరచి, రచయితకు అందదండలిచ్చారు. ఇందులో కవిని,

గ్రంథసమీక్ష

వెలుగులో - ఈనేలపై

మానాజు రంగారావుగారు.
డెమ్మీ—56 పేజీలు వెల రూ.4—
ప్రతులకు :— సాహితీ బంధు బృందం 2—4—30. హనుమకొండ, వరంగల్లు.

ఈ రచనను చేయడం వచన పద్యమనిపించే ఇప్పుడు ఎక్కువయింది. ఇదే దోషం. కంప జిబన్ ఒక వ్యాక్యాన్ని ముక్కలుచేసి బంతులుగా పేర్చినట్టేదే అర్థపు.

అయినా, కవి ఆదర్శములు, భాష, పై స్థాయిలో "మనుధైక కుటుంబ వాంఛతో" ఆత్మాభిమానులలో నున్నది. అధికార నిరాశ మధ్య సామాజికాతలో అర్థం చేసుకొనినపుడు దృశ్యం యీనాటి అవసరమని వోదార్పులో ఉన్నాడు— కవి, నేవాంత భృష్టే యిప్పటి కల్మషాలను అణచగలదని అంటూ—రక్తంలో పౌరుష్యం నల్లనించదు,, ఈ మనస్సుకు ఉంది పుట్టినుండి స్వర్గం మలచగల రక్తి,, అని అణగద్రొక్కబడిన వారి నెత్తురును, చమటను కుళ్లను రెచ్చగొట్టినంత మాత్రాననే లోకం బాగుపడదంటాడు. హక్కులకై ఆవేశపడు బాధ్యతలను, ధర్మాలను మరచిన ప్రజలకు— ,,ఎవరి బాధ్యత వారిలో విప్లవించి ఫలిస్తేనే ఉంటుంది. ఇల్లుపచ్చగా. అని సమయోచిత హిత వాక్యం పలుకుతున్నాడు: అత్యాత్మిక వాసనా బంధురులు— యీ కవి మానసము,, మానవ సంస్కృతి రూపంలో వెలిగే ఆత్మతేజం,, కొరకు ఎదురు చూస్తూ— ',ఉదయం సాయం సంధ్యా వలే ఆవదయం, విప్లవియా ఏదో ఒక రూపంలో దర్శనమి మనుగడలో" అంటూ నిజాన్ని జ్ఞప్తికి దెస్తూ—,, వెలుగు శక్తివలె బింబం ప్రతిబింబంగాభాసించే ప్రకృతి మాదిరివుంటే,, అన్న 14వ పుటలో గూడా లక్ష్యైత భావంతో ద్వేషానికి తావు లేకుండ మేము ప్రజలు అన్యోన్య ప్రీతితో మసలే నేటి దారుణ ప్రపంచ సమస్యకు పరిష్కారమని, ,,సత్యానికి జయమై, సుందరమై మానవతా రాగంతో ఛాంతాత్మదిబంధో వెలు గొందుతుంది,, అని యీ కవితలో. సాదుకుమారే యీ కవితా పూర్వు ,, 17 పేజి స్వాతంత్ర్య సంగరం దేశం జాగురపడలేదనినన్నారు. మానవ జాతి సమస్యలు ఎప్పుడూ తీరేవి కావని అనిశ్చయానికి ఒక నిత్యసత్యం చెప్పుచున్నాడు.

ఇన్నిదున్నా, కొన్నిచోట్ల భావం బాగాబయట బడక మాటల సందటిలో మాటుమణిగి పోతున్నది. అంటే— విస్పష్టత, లోపించి యే. రాని భావములో ప్రోపిమ, లెగుగుపడి వాంలో సొంపు, ఉత్కృష్టతలో కమనీయత నిచ్చగా ఉన్నది కొన్ని :— కరిగి పెరుగుతూ కడుపుతూన్న హృదు బంధాలవలే ఉన్నాయి. క్షణాలు : నాపట్లో జీవకళలు నిశ్శబ్దంగా కదులుతున్నాయి. నాకు ధైర్యము మరి అర పిరికోడు కొన్నిసమయ, నిలువలు నెరుగక్కోంది. మంచు కొనుగోలు ప్రమాదానికి పుడ్డపులు పని చేసుకుంటూ నవ్వి నివిని, రెక్కలుగల్గిన నీడు పక్షి స్వైరగదానికి పక్షులు సాహసం చేస్తున్నాయి, ప్రతుకులో రుచి చవిని గుర్తులు నేని ఉన్నారు, కళ్లలో ఆనాకర్ల రాయి, ఎప్పుడూ ఉండే స్వేచ్ఛలోకి చిలికి రాలం చేస్తుంది ప్రయత్నం. సంస్కారి లేదు తిరిగాత్మీయులకాలం, కెలిగ్రాడ్ లేగ అన్న ప్రయోజనే వార్త. విత్రాల పక్షి లలో మా అంత్రులు పనులకుగాపోతాయి అతని కవితలూ గురించి ఎన్నో విషయాలు ఉన్నాయి.

ఇప్పుడు వెలువడుతూ ఉన్న కవితల్లో ఇది అగ్రశ్రేణికి చెందినది.

—బులుసు వేంకటరమణయ్య

అసెంబ్లీలో స్పీకర్‌కి లుంచే జీతం అయినా మునసబులకు ఇవ్వడంలేదు.

శ్రీ ఎ. వి. కె. రావు (ఇండి) తమకు నిరంతరంగాచేసే సమస్యల్ని శాంతిభద్రతల పరిరక్షణ క్రిందకువస్తాయి. ఈ బిల్లుపట్ల ప్రస్తుత పరిస్థితిలో వచ్చే మార్పులేమీలేదు.

శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి (ఎస్. డి. ఎస్.): మునసబులకు వేతనాలు రేటుందా బాధ్యతలను పెంచుతున్నారు. గ్రామాలలో దొంగతనం జరిగితే, అక్కడి కారి ముద్రలు చెరిగిపోకుండా మునసబు కాపలాకాయాలి. లేకపోతే మామూలు నెలలు జైలుశిక్ష విధిస్తారు. మునసబులు మేజిస్ట్రేట్‌కు, సబ్ ఇన్‌స్పెక్టర్‌కు రాణి దారంగా చేస్తున్నారు. మునసబులు అంటరాలేదనికి ఈ బిల్లలో అన్ని ఏర్పాట్లు చేశారు.

మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు జవాబిస్తూ, సమగ్రశాసనం చెయ్యడమే ఈ బిల్లు ఉద్దేశం అని అన్నారు. శ్రీ శ్రీనివాసులు రెడ్డి చెప్పినట్టే ముందుముందు ఉద్యోగిని మునసబు స్వతంత్రం సమగ్రం కేటాయించ లేదు వేరే విషయమని, దానితో గ్రామ పోలీసు వ్యవస్థను ముడిపెట్టరాదని అన్నారు.

ఈ బిల్లు ప్రకారం ఆంధ్రప్రాంతంలో మునసబు, తెలంగాణా ప్రాంతంలో పోలీసు పటేలు గ్రామ పోలీసులను నియమిస్తారు.

ఈ రాయితీ ప్రజల సమస్యల నిర్వహణలో జరగడంలో విసలవైన గ్రామపోలీసు అధికారి, గ్రామ పోలీసు లేదా ఇతర గ్రామస్థుడు లేదా పొరుగు మూడుమైలువరకు జైలుశిక్షగాని, లేదా 100 రూపాయలవరకు జరిమానాగాని లేక రెండూగాని విధించవచ్చు.

కొల్లేరు సరస్సు అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9 : రాష్ట్ర ప్రభుత్వం నమకూర్చిన ఎనిమిది లక్షల రూపాయల అయ్యకారాజ్య సమితి చేపడిన అభివృద్ధి కార్యక్రమం సంస్థ యిచ్చిన 62 వేల డాలరులు సొమ్ముతో కొల్లేరు సరస్సు అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందుతున్నదని మధ్యతరహా నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడు శాసన మండలిలో పేర్కొన్నారు.

శ్రీ వై. వి. కృష్ణరావు (క) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రణాళిక రూపొందిన తరువాత ప్రపంచ బ్యాంకు సహాయం అభించగలదని అన్నారు. కొల్లేరు వెంబడి బృహత్తర ప్రణాళిక రూపొందగలదని మంత్రి వివరించారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : మద్రాసులో గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ (16 అప్) ఆగస్టు 15 నుంచి రోజు సాయంత్రం నం.7.10కి బదులు సాయంత్రం 5 గంటలకు బయలు దేరుతుంది. మద్రాసుకు 10.55 గం. లకు చేరుతుంది.

చిత్ర విచిత్రం
శ్రీకాన్

విరల్ చలమ్!

తనకు ఇష్టమైన వస్తువుల వద్ద ఏమి చెయ్యడం లేదా పోలో మనిషికి సరదా వచ్చే ప్రతి పనిని బట్టుకునే నేరాలేని మనిషి. అందులో "బుర్రెక్కి—బుల్లోడు" చిత్రం తరువాత తన్ను చెడుకుంటూ వస్తున్న సంస్థలకు లంగరం జ్వర్వేసేసారాలు

చలం చేత ఎప్పుడో కథానాయకుడి పేరు పెట్టించారు ప్రముఖ దర్శకుడు నిలాచార్య. 'పద్దంటే పెళ్లి,' విజయాన్ని సాధించింది. ఆయన సంస్థలో పనిచేసే వారిని పనిచేసే సందర్భంగా భావిస్తారు చలం.

ఇప్పుడు విరల్ సంస్థ ఒక గమ్యత్తయిన సాంఘికాన్యాయాలపెట్టింది. చిత్రానికి బి. ఎల్. శేషగిరిరావు దర్శకుడు. రాజశ్రీ రచన, చలం కథానాయకుడు. ఈ ముగ్గురు కలసి పనిచేసిన "సంజరాల రాంబాబు" పెద్దగా ఆడింది.

"విరలాచార్య చిత్రంలో నా పేరు చాలా విచిత్రమయినది. నా అభిమానులకు నచ్చే అంశాలున్న కథన యకు ప్రాధాన్యత"అన్నారు శ్రీ రమణచిత్ర అధినేత.

దినఫలం

10 8 1974 శనివారం
శక సం 1896 శ్రావణమాసం 19

★ మేషం:— ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.
★ వృషభం:— మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.
★ మిథునం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.
★ కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.
★ సింహం:— రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విదేశ కంపెనీపార్టీ పాల్గొంటారు.
★ కన్య:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.
★ తులం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విలువైన వస్తువులు కొంటారు. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.
★ వృశ్చికం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.
★ ధనుస్సు:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు.
★ మకరం:— మీ కార్యక్రమాలు అడ్డుపడుతూ ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.
★ కుంభం:— వ్యాపార నిర్వహణ ప్రయత్నాలు బాగుంటాయి. విజ్ఞానసాంగత్యం లభిస్తుంది.
★ మీనం:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

—మహీ

వేతనపు స్కేళ్ళతో కరవు భత్యం విలీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9 :— 1—1—1974కు ముందు గల ప్రభుత్వ ఉద్యోగం కరవుభత్యాన్ని వేతనపు స్కేళ్లలో విలీనం చేయాలని, వేతనాలలో వ్యత్యాసాలు తొలగించాలని ప్రభుత్వం విరమించటమే న్యాయమంత్రి తరపున విద్యుత్శక్తి శాఖామంత

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోఎట్స్ (సెకండ్ ఫ్లోర్ 3 186 మౌంట్ రోడ్, మద్రాసు— 600002.

మద్రాస్ IX అదనపు సిటీ సివిల్‌కోర్టు.

ఒ. యస్. నెం. 3256 ఆఫ్ 1973

వాది: గిల్లేండర్స్ ఆర్మ్‌స్ట్రాట్ అండ్ కం, లిమిటెడ్, మద్రాసు—1.

ప్రతివాదులు: 1. శ్రీనివాస (పేదర్సు
2. ఎ. బాలయ్య,
3. ఎ. లక్ష్మయ్య

1. వెనర్సు (శ్రీనివాస (పేదర్సు పార్టనర్లు. 2. ఎ. బాలయ్య, 3. ఎ. లక్ష్మయ్యలకు నెం: 6—2—979/2, రాజ్ భవన్‌రోడ్డు, హైదరాబాద్—4. (పైన తెలిపిన 1 నుండి 3 (ప్రతివాదులు)

రూ. 3444—32 లు వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనుటకు పై వాది మీమీద దాఖలుచేసిన పై దావా మీద 31—8—74 ఉదయం 10—30 గం.లకు పై కోర్టుకు హాజరగుటకు వాయిదా వేయబడినదనియు, అట్లు హాజరు కానిచో, దావా ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడునని నోటీసు యివ్వడమైనది.

ఎస్. సంపత్‌కుమార్,
వారి తరపు అడ్వకేటు, మద్రాసు.

ట్రయినింగ్

రేడియోమెకానిక్స్, స్టేషన్‌హాస్టర్లు, టెలిగ్రఫిస్ట్స్, సిగ్నలర్స్, నైట్‌రెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్స్, ఎంట్రిషియన్, మోటార్ డ్రైవింగ్ కండక్టర్ ఉద్యోగాలకు శిక్షణ. వివరాలకు 25 పైసల స్టాంపు పంపుము.

A. P. I. I College (Recognised) Tilak Road, Tirupati.

బొబ్బిలి పురపాలక సంఘం

టెండరు నోటీసు

ఈ సంఘపాలక సంఘానికువాడుకలోనికి (2nd Hand, Esscort Tractor 3) 34.5 H. P. కావలెను. సదరు ట్రాక్టరు మంచి పర్కింగు కండిషనులో వుండవలెను. కాగా ఆ ట్రాక్టరు యొక్క రైజిస్టరునెంబరుతో ఎంత ఖరీదుకు సప్లై చేయగలరో వివరించుతూ రు. 500 లు డిపాజిట్టు కట్టి 26—8—74వతేదీ సాయంత్రం 4 గంటలలో పురో ఈ కార్యాలయ సంతకము చేసిన వారికి దాఖలు చేయబడెను. సాచ్చు రేటు ఖరారు చేసిన వారి డిపాజిట్టు వెంటనే వాపసు యియబడును. సర్టిఫికేట్ పెండరుదారు డిపాజిట్టు ట్రాక్టరు సప్లయి చేసిన తరువాతనుండి తరువాత డిపాజిట్టు వాపసు చేయబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) జి. రాజశేఖరగుప్త
కమీషనరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

టెండరు నోటీసు

నెం. ఎస్. ఎస్ / కె. టి. పి. ఎస్ / హెచ్. సి / 3/74 తేది 3—8—74

